"7వ పాఠము"
"అర్జున విషాద యోగము"

26 & 27 శ్లోకములు ? * (26 ½)

తత్రాపశ్యత్ స్థితాన్పార్థః పితౄనథ పితామహాన్ ।
ఆచార్యాన్మాతులాన్భ్రాతౄన్పుత్రాన్పౌత్రాన్సఖీంస్తథా ॥ 26 ॥
శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి ।
తాన్ సమీక్ష్య స కౌంతేయః సర్వాన్ బంధూనవస్థితాన్ ॥ 27 ॥

"రెండు సేనల యందు కూడా తండ్రులు, తాతలు, ఆచార్యులు, మేన మామలు, సోదరులు, కొడుకులు, మనుమలు, మిత్రులు, మామలు ప్రాణ స్నేహితులు కూడా నిలిచి యుండిరి.. అప్పుడు కుంతీ పుత్రుడగు అర్జునుడు అక్కడ వారిని చూచెను. ఆ కుంతీ పుత్రుడు సన్నద్ధులైన అందరినీ బాగు గా చూసెను"

→ నిలబడి ఉన్నవారిని చూచెను, ఎవరెవరు నిలబడి ఉన్నారు? పితౄన్ - తండ్రి వరస వాళ్ళను చూచెను. కన్న తండ్రి - తండ్రి వరసే, అత్తమామలని తల్లి తండ్రులతో సమానంగా శాస్త్రం బోధిస్తుంది, మనవాళ్ళు అలాగ చూడరు. శాస్త్రం అయితే తల్లి తండ్రులతో సమానంగా అత్త మామలని మర్యాద చేయవలసిందే అని బోధిస్తుంది. కాబట్టి ఇటు పురుషుడు కూడా, అత్తమామలు తనని మర్యాద చేస్తూ ఉండాలి, తనకి బహుమానాలు ఇస్తూ ఉండాలి అని అలా అపేక్షించరాదు. ఎంతకాలం అని ఇస్తారు. వాళ్ళ ప్రీతి తోటి ఇవ్వాలి కాని మనం Demand చేసి తీసుకోవటంలో ఏమి శోభ ఉంటుంది?? అసలు Demand చేసే హక్కు గాని, Respect కాని తీసుకోవటం, అంత పొరపాటు అదేకాని ఇంకొకటి లేదు. అలా ఎన్నడూ ఉండకూడదు. వాళ్ళు ప్రేమ తోటి ఇచ్చేదానికి మనం కృతజ్ఞులు గాని మనం Demand చేసి తీసుకోవటం చాలా పొరపాటు. అందులో అత్త మామలకు మనమేదైనా చేతనైతే సాయం చేయాలి. అందులో తల్లిదండ్రులతో సమానం. మామగారు ఉన్నారు తండ్రితో సమానం

→ అథ - మరియూ - తాత వరస వాలు, ఆచార్యాన్ - విద్యను నేర్పిన వాళ్ళు, మాతులాన్ - మేనమామలు, భ్రాతౄన్ - సోదర వరస వాళ్ళు, పుత్రాన్ - పుత్రుని వరస పౌత్రాన్ - మనుమల వరస వాళ్ళు, సఖీన్ = మిత్రుడు, శ్వశురాన్ - మామగారి వరస సుహృత - హితమును చేకూర్చిన వాళ్ళు.

28వ శ్లోకం (27½ + 28½)

కృపయా పరయావిష్టో విషీదన్నిదమబ్రవీత్।
దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్॥ 28॥
సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి।
వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే॥ 29॥

ఈ తన వారిని చూసి అతనికి అతిశయించిన దయ ఆవేశించెను. అతను ఖేదమును పొందుతున్నవాడై ఇట్లు పలికెను. --- "ఓ శ్రీకృష్ణా! యుద్ధమును చేయకోరి సంసిద్ధులై ఉన్న ఈ నా బంధు జనులను చూచి నా అవయవములు కృంగిపోవుచున్నవి. నా నోరు కూడా ఎండిపోవుచున్నది. నా శరీరంలో వణుకు, గగుర్పాటు పుట్టుచున్నది"

→ కౌంతేయ - ఓ కుంతీ పుత్రుడా - పూర్వం నామములన్నీ మాతృమూర్తి మీదుగా వచ్చాయి. - ఉదా: కౌసల్యా సుప్రజా రామ - అంటాడు విశ్వామిత్రుడు. అలాంటిది ఈ రోజుల్లో గాయత్రీ మంత్రం చెప్పటానికి స్త్రీలకి అర్హత లేదు, స్త్రీలు ఓం అనకూడదు --- ఇప్పటికి ఇలా తయారయ్యారు. - opposit ఒకప్పుడు ఉన్న Respect ఇవ్వకపోగా, the opposit

→ స: కౌంతేయః - ఆ కుంతీ పుత్రుడు, ఇదం అబ్రవీత్ - Noun నుంచి మళ్ళీ verb దగ్గరికి. అబ్రవీత్ - పలికెను. ఏమిటి పలికాడు, ఇదం - ఈ మాటలను పలికెను. ఆ పలికిన సందర్భం ఏమిటంటే కృపయా, పరయావిష్టః - ఆవిష్టః - అని అర్థం - పరయా, కృపయా ఆవిష్టః - ఆవిష్టః అంటే ఆవేశం గలవాడు. ఆవేశం అంటే Possessing అని. - అంటే ఒక భావావేశము, ఒక భావన, ఒక emotion, అది మనిషిని పూర్తిగా తన వశం చేసుకుంటుంది. వీడు పరవశుడు అయిపోతాడు. స్వాధీనత తప్పిపోయింది. ఆ ఆవేశం తోటి ఊగిపోతూ ఉంటాడు. ఒక దయ్యం పట్టినవాడు ఎలాగైతే ఊగిపోతాడో ఆవిధంగా వీడు ఒక భావావేశం చేత ఊగిపోతూ ఉంటాడు.

→ చూడండి మన హృదయంలో ఒక సంకల్పం పుడుతుంది. ఈ సంకల్పం మొత్తం శరీరాన్నంతటినీ కూడా ప్రభావితం చేసేంత దృఢంగా ఉన్న సందర్భాలలో దానికే ఆవేశము అని పేరు.

→ కోపం వచ్చిందనుకోండి, కోపం వచ్చిన కూడా అలాగ నిబ్బరంగా కూర్చొని ఉంటే కోపం వచ్చిందని తెలుస్తుంది తప్పిస్తే ఆ కోపం ఆవేశం కాలేదు. ఆ కోపం కోపంలా ఉంటుంది

అలాగే దయ, కరుణ, కృప అంటే కరుణ. దయ కలిగుండి దయ కలిగినప్పుడు ఆ దయ కలగాలి, కానీ ఆ దయ ఆవేశంగా మారిపోకూడదు. ఆవేశంగా మారిపోతే ఏమిటి? ఇక కూర్చోలేడు స్థిరంగా, కూర్చోలేక మనిషి ఊగిపోతాడు. ఊగిపోయి, ఆ దయలో ఏం చేసినా చేసేస్తాడు ఆ Time లో cheque పుస్తకం ఎవరి ముందు పెడితే మొత్తం Bank account లో ఉన్న డబ్బులతో Cheque రాసి ఇచ్చేస్తాడు. ఆ Time లో Purse దొరికితే పర్సు తీసుకెళ్ళి ఎవర్కైనా చేతిలో పెట్టేస్తాడు. ఇక Counting చేయటం కానీ, కొంచెం ముందు వెనక చూడటం కానీ ఉండదు. దానిపేరే ఆవేశము అని అంటారు. ఆవేశము ఏదైనా మంచిది కాదు. అది కోపావేశము మంచిది కాదు, కృపావేశము మంచిది కాదు. చూడండి ఆ పద ప్రయోగం ఎంత అందంగా ఉందో "కృపయా, పరయా, ఆవిష్టః"

→ కం మామూలు ఆవేశం కూడా కాదు. "పరయా, కృపయా ఆవిష్టః" - పరమైన అంటే అతిశయించిన దయతో ఆవేశింపబడిన వాడై. దయ యొక్క ఆవేశం కలిగుండి - ఆవేశం కలగకూడదు. దయ యొక్క ఆవేశం అనవసరం. దయ ఉండాల అంతే. తరువాత దయ కూడా ఎలా ఉండాలి, కొంచెం ముందు, వెనక చూసుకోవాలి. ఆ దయ కారణంగా మనం చేసే సేవ లేకపోతే సహాయం ఎవ్వరికి ఉందో, అది యోగ్యంగా సందర్భానుసారంగా ఉండాలి. ఆ లక్ష్యం పోతుంది, ఎప్పుడయితే ఆవేశం కింద మారిందో ఇక వివేకం, ఆలోచించే శక్తిని కోల్పోతాడు. పరమాత్ముడు, అయిపోయాడు అంటారు, స్వాధీనత తప్పిపోయింది. కం అర్జునుని పరిస్థితి ఆ విధంగానే అయింది.

→ చిత్రం ఏమిటంటే అర్జునుడు యుద్ధం నుండి మానేద్దామనే Proposal పెట్టబోతున్నాడు. ఆ Proposal వెనక ఉన్న Spirit భయం కాదు. యుద్ధ భయం కాదు. యుద్ధం చేసినట్లయితే వీళ్ళందరినీ సంహరించాల్సొస్తుంది పరస్పరం ఒకళ్ళనొకళ్ళు ఈ బంధువులు వీళ్ళందరూ కూడా, తను ఎలాగో సంహరించాల్సి ఉంటుంది. అంతమాత్రమే కాకుండా పరస్పరం కొట్టుకున్నప్పుడు ఆత్మ బంధువులు ఒకళ్ళనొకళ్ళు చంపుకునే పరిస్థితి వస్తుంది అనేటువంటి ఆ కృపావేశము చేత అతను ఊగిపోతూ, విషీదన్ - ఎప్పుడయితే ఆవేశాన్ని పొందాడో, అందులో దయం రూపమైన ఆవేశం గనక. అది తీవ్రమైన విషాదమును ఖేదమును అతనికి కలిగించింది. ఆవిధముగా ఖేదమును పొందుతున్నవాడై, ఇదము బ్రవీత్ - ఈ మాటను పలికెను.

→ ఇక్కడ ఆవిష్టః అనే పదాన్ని బట్టి, విషణ్ణః అనే పదాన్ని బట్టి అంటే దయావేశము కలవాడు ఖేదమును పొంది ఉన్నాడు

Assignment Priority

MARCH 2019

M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

ఇక ఈ రెండు విషయాలను బట్టి, అర్జునుడు మాట్లాడే మాటలు
సందర్భానుసారంగా ఉండవు ఇక మనకు స్పష్టమయ్యే ఉండే Emotiona
గా మాట్లాడుతారు కొంత మంది. వినడానికి చాలా సొంపుగా ఉంటాయి.
కానీ ఒక్క పిసరు జాగ్రత్తగా పరిశీలిస్తే అందులో కూడా తప్పు ఉన్నది
తెలిసిపోతుంది Emotion ఎప్పుడూ కూడా మనిషిని వివేకపూర్వకంగా
ఆలోచించే శక్తిని కోల్పోయేట్లు చేస్తుంది. కాబట్టి తీవ్రమైన Emotion లో
ఎప్పుడూ ఏ పని చేయకూడదు. అసలు అటువంటి Emotion కి మనిషి
వశం కాకూడదు. స్వాధీనత తప్పిపోతుంది. బుద్ధి స్వాధీనత తప్పిపోతుం.
శరీరం కూడా స్వాధీనత తప్పుతుంది. అటువంటి స్థితిలో మనిషి ఏ పని
చేయకూడదు అసలు, ఏ ఆలోచన చేయకూడదు, ఏ మాటా మాట్లాడకూడదు
అర్జునుడు ఈ మూడు పనులు చేయబోతున్నాడు. తప్పుగా ఆలోచించ-
-బోతున్నాడు, తప్పుగా మాట్లాడతాడు, తప్పు పని చేయటానికి ఉద్యుక్తుడు
అవుతాడు. ఏదో పక్కన శ్రీకృష్ణుడు ఉన్నాడు కాబట్టి సరిపోయింది లేకపోతే ఇలాగే
వచ్చిన ఈ దయావేశం వల్ల సర్వనాశనం అయిపోయి ఉండేవాడు-

Eg :- రాజశేఖర చరిత్రము - కందుకూరి వీరేశలింగం పంతులు.

→ ఎదుటి వారిని విమర్శించేటపుడు చాలా కఠినంగా విమర్శించేవారు ఆయన.
ఎప్పుడూ కూడా మనం అంత కఠినంగా విమర్శించి ఎదుటివారి హృదయంలో
పరివర్తన తీసుకురాలేరు. విమర్శించటమే మానేయాలి. లేదా ఒక వేళ
విమర్శించినా ప్రేమపూర్వకంగా నొప్పి తెలియని విధంగా విమర్శిస్తే. ఏమైనా ఒక పిసరు
పరివర్తన వచ్చే chance మిగిలి ఉంటుంది అసలు మనం ప్రారంభంలోనే పరుషంగా
విమర్శిస్తే ఆ chance కూడా ఉండదు.

→ తీవ్రమైన దయావేశం కూడా మనిషి వివేకం కోల్పోయేట్లు చేస్తుంది
అన్నదానికి ఇదే దృష్టాంతము. కాబట్టి Emotional dilog కి మనం ఎక్కువ
ప్రాధాన్యం ఇవ్వకూడదు. Emotional dilog లని జాగ్రత్తగా మళ్ళీ
పరిశీలించి, అవి విచారమునకు నిలబడ్డ పక్షంలోనే వాటిని స్వీకరించాలి
కేవలం Emotional content తో చెప్పిన మాటలకి పెద్ద ఎక్కువ విలువ
ఇవ్వటం అనవసరం. అదొక General Rule

→ సర్వ బంధువుల అవస్థలోనే, అక్కడ ఉన్నవాళ్ళు అందరూ బంధువులే
ఏదో బంధుత్వం, దగ్గరో దూరమో. అందరికీ ఉంది- అవస్థలోనే- యుద్ధము
చేయటానికి సిద్ధంగా ఉన్నారు. ఆ స్థితిలో అతడు గొప్ప
దయావేశానికి గురియైనాడు. కాబట్టి అతని మనస్సు మంచిది

→ దుర్యోధనుడు కోపావేశానికి ద్వేషావేశానికి లోబడి యుద్ధానికి
వచ్చాడు. అర్జునుడు దయావేశానికి లోబడి యుద్ధం నుండి
విరమించుకుందామని అనుకుంటున్నాడు; భయపడి మాత్రం కాదు. దయావేశం మాత్రమే.

కొంతమందికి భయావేశం, భయంతో ఊగిపోతారు అలాగ.

⇒ (28 ½ & 29)

—→ చూడండి మనసులో తీవ్రమైన ఆవేశం బయల్దేరినపుడు దాని యొక్క ప్రభావం శరీరం మీద చాలా దృఢంగా పడుతుంది. మనసుని శరీరాన్ని మీరు అలా విడదీయటం కుదరదు. పూర్వం Psychologist లు Body & mind అనేవారు కానీ ఈ మధ్య కాలంలో psychologist లు కూడా బాగా నేర్చారు. ఆ విషయాన్ని తెలుసుకొని Body & mind అనటం మానేసి Body mind అంటున్నారు. మీరు దీపక్ చోప్రా అని ఒకాయన. He is the modren guru of Vedanta in American socity. ఆయన వేదాంతం చెపుతాడు. 5 star Hotel లో Conference room లోనే చెపుతాడు. మంచిగా చెపుతాడు. కానీ ఒక భగవాన్ రమణ మహర్షి, ఒక నిసర్గదత్త మహారాజ్ చెప్పినట్లు ఒక వెయ్యిమందికి చెపుతాడు. Entry fee 1000 Dollers charge చేస్తాడు. Dinner కూడా ఉంటుంది. Dinner ఒక 50 $ ఉంటుంది మహా అయితే ఎంత ఖరీదైనా 50 $ ఉంటుంది, మిగిలినదంతా ఆ Arrangements, ఆయన జేబులోనికి పోతుంది. He is a milinear చాలా ధనవంతుడు. ఆయన Quantam Medicine అనే Book రాశాడు. ఆయన ఏమంటాడంటే Body & mind అనేవి వేరు వేరు కాదు. Body mind అనే usage psychology లో అని ఆయన చెపుతుంటే నేను చూస్తాను. So Body mind ఆయనే మొట్ట మొదటి సారి Use చేసినవాడేం కాదు. Many other psychologists used it. Body mind ఆయన ఒకటి రెండు Points He presents as if He is the original Author. నేను ఎప్పుడైనా కనపడితే చెపుదామనుకున్నా మీరు అలా Present చేస్తారు అది న్యాయంగా లేదు. ఈ Points మా Indian వేదాంతంలో ఉన్నవే, మీరు original గా Present చేయటం సరి లేదు. You have to Quote the Author. ఎప్పుడూ కూడా మన Original అన్నట్లుగా చెప్పకూడదు. Important point చెపుతున్నప్పుడు ఫలానా వారు చెప్పారు. లేదంటే వేదాంత శాస్త్రంలో ఈ విధంగా బోధింపబడింది అన్నట్లుగా ఉండాలి కానీ, ఇదంతా మన Original Idea గా చెప్పకూడదు. Original Idea అయితే చెప్పు fair గా ఉండొచ్చుంటుంది. చాలా fair గా ఉండాలి. కానీ చాలాలో fair గా ఉండరు తామే చెప్తున్నట్లుగా నటిస్తారు. అంటే ఆ weakness. ఏమిటంటే ఆ weakness రెండు రకాలు (Ego) Ego building చేసే ప్రయత్నం ఒకటి - అహంకారము.

ఈ నా Approach వి wrong అనిపించొచ్చు ఏమిటంటే ఈ శాస్త్రము Ego Building చేయటం కోసం ఉద్దేశించబడింది కాదు. నిజానికి ఈ శాస్త్రం Individuality ని Neutral చేయటానికి చేసే ప్రయత్నం.

08:00 So Individuality ని Neutralize చేయటానికి Individual ప్రయత్నం
చేస్తుంటాడు. అసలు ఈ శాస్త్రం యొక్క లక్ష్యం అది అహం ని నిరాకరించటం
09:00 కోసం భగవద్గీత బయల్పరించి. ఆ భగవద్గీతలో నాకు మహా పాండిత్యం ఉంది
అని వాడు అన్నాడనుకోండి, అహంని పెంచినట్లయింది. So just the opposit
10:00 effect జరుగుతుంటుందన్నమాట. అందుచేతనే వేదాంతం చాలా కఠినమైన సంగతి
ఎందుకంటే మీరు చదివేది దాటి ఉంటుంది, దాని Effect opposit ఉంటుంది
11:00 చాలా tricky గా ఉంటుంది. చాలా Alert గా లేకపోతే you miss the
whole point. ఒక సారి Point miss అయ్యారంటే ఎంతటివాడైనా కావచ్చు గాక
12:00 అతడు wrong Direction లో వెళ్ళిపోతాడు. ఆ wrong direction లో
వెళ్ళినాడు పెద్ద మహాత్ముడయితే, ఆయనతో పాటు వెళ్ళే భక్తులందరూ wrong
Lunch Direction లో వెళ్ళిపోతారు. వాళ్ళు లక్ష మంది అవ్వచ్చు, పదిలక్షల మంది అవ్వచ్చు
It makes no difference
13:00 → So Body Mind ఈ రెండూ కలిసే ఉంటాయి. నేను ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే,
నేను ప్రాణాయామంలో చెప్తూ ఉంటాను. మీరు గాలి పీల్చి విడిచిపెట్టడము, చేసే
14:00 పని అది కాదు you feel healthy, you will be healthy, you feel joyous,
you feel calm. ఆ feeling ని మీరు Develop చేసుకోవాలి calm గా
15:00 ఉండటం. ఉల్లాసంగా ఉండటం. తరువాత Everything is ok with me
the sence of ok. sence of wellness. మనం లేచి కూర్చుని Nothing is
16:00 ok with me అని అనుకుంటాం. భోజనం కడుపునిండా భోజనం చేసి కూర్చుని
Nothing is ok with me అని అనుకోవటం. అంత తెలివితక్కువ అది గాని
17:00 ఇంకొకటి లేదు. మనస్సుకి అటువంటి అవకాశము ఇవ్వకూడదు. So everything
is ok with me అనేటువంటి feeling, ఆ ఉల్లాసాన్ని దాన్ని Develop
18:00 చేసుకోవాలి. అటువంటి feeling మీరు Gita classes attend చేస్తే వస్తుంది
That is what you gain. మీరు మనసులో ప్రసన్నత. తరువాత ఉల్లాసం,
Eve. the sence of well Being ఈ మూడు మీరు Develop చేసారనుకోండి
మీకు మీరు చేసుకుంటున్న ఉపకారం ఇంతా అంతా కాదు. మీకు అనారోగ్యం అంటే
ఏమిటో తెలియకుండా అయిపోతుంది. ఏదైనా చిన్న చిన్న Defects ఏవో
ఉంటాయి Body, చిన్న Disturbance వచ్చినప్పుడు It cries for Help
చిన్నపిల్లవాడు ఏదో కావాలని ఏడ్చినట్లుగా, అప్పుడు మనం
గుర్తించి ఇక్కడ చిన్న అనారోగ్యం, చిన్న Defect ఏదో వచ్చింది. దేహానికి
ఆ గుర్తింపు పట్టి ఎవళ్ళన్నా సహాయం తీసుకొని ఒక మందు దానికి
వేస్తే అది సెట్ రైట్ అయిపోతుంది It will be as simple as that. అలా

Priority Assignment

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

Wk. 14 కాకుండా మీరేమో మనస్సుని నిత్యము కల్లోలంగా పెట్టుకొని, కోపావేశాని
ఒకప్పుడు, ద్వేషావేశానికి, తరువాత ఇటువంటి కృపావేశానికి, ఆసక్తి,
తీవ్రమైన సంసారాసక్తికి లోబడి ఆవిధంగా మనస్సుని చాలా కల్లోలంగా అట్టే
పెట్టుకున్నట్లయితే అన్ని రకముల అనారోగ్యాలు దేహానికి ప్రవేశిస్తాయి.

→ అనారోగ్యాలు ప్రవేశించిన వెంటనే Health Industry అనే దానిని నేను
ఒకప్పుడు అనుకునేవాణ్ణి, మంచి మంచి Hospitals వచ్చాయి. చాలా
అభివృద్ధి వచ్చింది అని. But now I know Better. Now I have seen
it, I have studied it & I have know better The health industry
is a monster. For gods sake dont go near by Its a monster
ఏదైనా ఆరోగ్యం చేసే ఏదో అమృతాంజనమో, లేదా అల్లం రసం మాత్ర
ఏదో వేసుకొని ఇంట్లో కూర్చోగలిగితే కూర్చోండి గాని ఈ Health Industry
జోలికి వెళ్లారంటే Its a monster దాని పంజాలో పడ్డారంటే అది
మిమ్మల్ని లాగేసి పిప్పి పిప్పి చేస్తుంది కేవలం ధనం ఒక్కటే కాదు,
ధనం, మీ మనశ్శాంతి, మీ ఆరోగ్యం మొత్తం అపహరించేస్తుంది ఇంకేం
మిగలదండి. I have a very nagitive openion about the health
Industry. మీకు ఉన్న విషయం చెబుతున్నాను. Na openion అది.
How far my openion is valid అనేది మీరు ఆలోచించండి. నేను
కూడా ఆలోచిస్తాను. We should not conclude anything. open minded
this is how I feel

→ ఎందుకంటే వాళ్ళ నేను చెప్పిన మాట ఏమిటంటే 100 రూపాయల
Diagonistic tests అవసరమైన సందర్భంలో వాళ్ళు 5000 రూపాయల Diagonistic
tests చేస్తున్నారు అంటే 1:50 ratio లో నడిపిస్తున్నారు. Medicines dump
చేస్తున్నారు. అన్ని Medicines అక్కర్లేదు. వాళ్ళు వాడమన్న ఇచ్చిన Medicines
అన్నీ అక్కర్లేదు. కొంచెం trial & error. ఈ ఆరోగ్యం ఉన్నది. ఈ మందు
వేసుకుంటే, కొంచెం సహన శక్తి ఉండాలి. ఒక్క సారి సహించటం అనేది
అది patient కి అలవాటు చేయాలి. Patient కి బోధించాలి ఈ
మందు వేసుకోండి మీకు తగ్గుతుంది ఐదు రోజుల్లో తగ్గుతుంది. అని చెప్పాలి
జ్వరం వస్తే ఐదు రోజులలో తగ్గుతుంది కాకుండా మీరు ఈ Tablets,
వేసినాను, ఈ Injunction ఇచ్చినాను అరగంటలో తగ్గుతుంది అని చెప్పే

Assignment

ఆ రకంగా అసలు అలా

Priority

తయారు చేయకూడదు
patient ని. Patient కి సహన శక్తిని కూడా నేర్పాలి మందుతో
పాటుగా సహనం కూడా నేర్పాలి. వాళ్ళ సహనం నేర్పటం మాట
అటుంచి వాడికి అసలు కొద్దో గొప్పో సహనం ఉంటుంది

APRIL 201

M	T	W	T	F	S
1	2	3	4	5	6
8	9	10	11	12	13
15	16	17	18	19	20
22	23	24	25	26	27
29	30	•	•	•	•

ఆ కొంత సహజ శక్తిని మందు వల్ల evaporate చేసి పారేస్తారు. ఎందుకంటే వారికి సహజ శక్తి ఉంటే వాళ్ళకి Bills పెరగవు. వారి సహజ శక్తి ఎంత తక్కువ స్థాయిలో ఉంటే వారి Bills అంత ఎక్కువ స్థాయిలో పెరుగుతాయి.

→ మందులని ఇష్టం వచ్చినట్లు, Break fast level లో మందులు మన చేత తినిపిస్తారు.

→ మూడో దోషం: Surgery. వీళ్ళు చేసే surgery లో At least 50% surgery is Avoidable surgery అంటే that is the ultimate Intervension అది. Ultimate Intervension. Body has an intellegence శరీరానికి Intellegence ఉంది. భగవంతుడు శక్తి పెట్టాడు. భగవంతుడు శరీరానికి తన ఆరోగ్యాన్ని తానే సర్దుబాటు చేసుకొనే శక్తిని ఇచ్చాడు. మీకు తెలియకుండానే మీరు భోజనం చేస్తారు. మంచి నీరు తాగుతారు. ఆ నీళ్ళలో ఎన్నో రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయి. అవి శరీరంలో ప్రవేశిస్తాయి. అవి ప్రవేశించాయనే సంగతి మీకు తెలియదు. కానీ Body లో Intellegence కి తెలుస్తుంది ఆ సంగతి. వెంటనే Body Intellegence మహా వేగంతో ఆ పరిస్థితిని rectify చేసే ప్రయత్నంలో ఉంటుంది. White blood cells అనండి, Platelets అనండి మరొకటి మరొకటి. తరువాత మీరు మిఠాయి బజ్జీల లాంటి ఆహార పదార్థాలని భుజించి, Bullet పెట్టి పేల్చినట్టు Intestains ని ఆవిధమైన ఆహారాన్ని మీరు భక్షిస్తూ ఉంటారు. మీరు గులాబ్ జామూన్ వేసేస్తారనుకోండి లోపల It is like a Bullet. So much Sugar ని ఇచ్చినా దాన్ని Handle చేయాలి. Insuline production It has to re adjust. Insulin production ని Re-adjust చేయాల్సి ఉంటుంది. ఎంత పని చేస్తుంది అది? పనికొచ్చే, నావల్ల కాదు Insulin produce చేయటం కుదురదు ఓ రోజున.

Retully it says that- ఎందుకని Excersice చేయరు, sugar ఎక్కువ తింటుంటారు. Carbohydrate food ఎక్కువ తింటారు. దానికి తోడు sweet లు కూడా తింటారు. పైగా Excersice చేయరు. దానితో ఆ sugar balance చాలా uneven గా ఉంటుంది. ఆ uneven Balance ని Adjust చేయటం కోసం, Liver రాత్రింబవళ్ళు శ్రమించి పనిచేస్తూ ఆ Balance ని adjust చేసే పని చేస్తుంది పెట్టినప్పుడు మీకు ఏమనిపిస్తుంది. ఇలా బాగుంది అని అనుకుంటారు. అక్కడ లోపల అది ఎంత కష్టపడుతుందో మీకు తెలియదు. కాబట్టి Body has Intellegence & you should allow the Body's intellegence to prevail Body's intellegence కొంత time తీసుకుంటుంది అది

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

అదే 12 గంటలో 16 గంటలో time తీసుకుని
setrite చేస్తుంది. అది setrite చేస్తే ఇక అదే perfect setrite
అన్నమాట. ఇంక దానికి మీరు ఏమీ చేయక్కర్లేదు. ఇక మీరు మందు వేయక్కర్లేదు
surgery చేయక్కర్లేదు. అయితే మీకు సహనం ఉండదు ఇంతసేపు
ఆరోగ్యం చేసిన వెంటనే ఏదో భూమి ఆకాశాలు ఏకమైనంత గడబిడ చేసేస్తా
వెంటనే phone చేస్తారు. Ambulance phone చేసిన వెంటనే వాడు
వచ్చేస్తాడు. ఇంక బిల్లులు అలా అలా పెరిగిపోతాయి. వాళ్ళు Bills వసూలు
చేయటంలో చాలా ఖరాఖండిగా ఉంటారు. నిర్మొహమాటంగా వసూలు
చేస్తారు Bills. ఇదంతా ఎందుకు చెప్పానంటే మనస్సు ఆవేశానికి లోను
కారాదు. ఎక్కడో ఓ చోట మొదలెట్టి ఎక్కడికో వెళ్ళిపోయాము.
* ఏం మనస్సు ఆవేశమునకు లోను కారాదు. మిన్ను విరిగి మీద
* పడుతున్నా సరే. అలా నిబ్బరంగా ఉండటం. సరే పడ్డప్పుడే చూద్దాం.
అన్నట్టు ఉండటం. కోపావేశం, దయావేశం, తీవ్రమైన ఆసక్తి, ఏ ఆవేశము
పనికి రాదు. శ్వాస. అలాగే ఆగి వేసిందనుకోండి, ఆగి వేస్తుంది ఆగి
వేస్తున్నది, ఆగి వేస్తుంది అని కంగారు పడకూడదు. రెండు గంటలకి బాగా ఆగి
వేసిం. ఒక రెండు గంటలో మూడు గంటలో సేపు ఉండే పద్ధతిలో మళ్ళీ ఉండాలి
7.6-8.30 అయేటప్పటికి ఎవళ్ళనా రెండు మెంతులు వడ్డించేతే
పరవాలేదు Manage చేయొచ్చు అనే Level కి సహనాన్ని పట్టువెళ్ళాల
అలా సహనాన్ని మీరు పెంపొందించుకోని. కొంతమంది ఏం చేస్తారు నా బతుకు
ఇలా అయిపోయింది, సహించబడదు నాకని ఆ తమను తాము నిందించు-
-కుంటారు. తప్పు. మీలో సహన శక్తి పెరుగుతుందంటే మీరు చాలా
భాగ్యవంతులని అర్థం. మీకు పరమేశ్వరుడు మరింత పూర్ణమైన
అనుగ్రహాన్ని చూపించి మీరు సహనశక్తి పెంచుకునే అవకాశం ఇచ్చాడు
that will serve you wonderfully. సహన శక్తి పెంచుకునే
అవకాశము ఇవ్వకుండగా వాటికి కలిగిన వెంటనే అలా అలా అలా [illegible] supply
అయిపోతుంటే వాడు నిజంగా చాలా దురదృష్టవంతుడు. ఎందుకంటే వాడు
శరీరానికి మనస్సుకి కూడా ఆ రకమైన Test, పరీక్ష పెట్టుకునే chance ఏ
లేకుండా అయిపోతుంది. వాడు ఎప్పుడో ఒక సమయం వస్తుంది, కష్టం వస్తే
వచ్చినప్పుడు వాడు కుప్ప కూలిపోతాడు. నిలబడలేడు. ఇదిగో ఆ దృష్టికి

Assignment: ఇటువంటి పరిస్థితి ఇది.
→ కృష్ణ, అని సంబోధిస్తున్నాడు కృష్ణ. కనీసం శ్రీకృష్ణ అని
పలకాలనే వివేకం కూడా లేదు. అచ్యుతా అనాలు అంతకుముందు
బుద్ధిమంతుడు. ఇప్పుడు ఇంక కృష్ణ అని సంబోధిస్తున్నాడు

Priority

APRIL 2019

M	T	W	T	F	S	S
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	•	•	•	•	•

08:00 → అలా సంబోధించ కూడదు. శ్రీకృష్ణునికి అలా సంబోధిస్తే న్యాయం కాదు అది.
ధర్మరాజు గారు రాజసూయ యాగం లో శ్రీకృష్ణుని పాదములకు పాదపూజ
09:00 చేసి తొలి పూజ చేసిన కారణంగా మా యాగం సఫలమైంది అని ఆయన
అగ్రాసనమేసి పూజని విశిష్ట చేసారు. అటువంటి ఆయనని పట్టుకొని కృష్ణ అని
10:00 సంబోధించటము అది చాలా అవివేకమైన సంబోధన. ఆ ఆవేశం యొక్క ప్రభావం
తో అలా మాట్లాడుతాడు.

11:00 → ఏం అంటున్నాడు. ఇదంతా స్వజన ద్వేష్యం - నేను చూస్తున్నానయా వీళ్లందరూ
నా బంధువులు అంటున్నాడు. నావాళ్లు అని అంటున్నాడు. స్వజనం. అంటే
12:00 నావాళ్లు కాకపోతే అప్పుడు బాణాలు వేసేయచ్చు, కత్తులు దూసేయచ్చు. ఏదైనా
చేసెయ్యచ్చు. కానీ వీళ్లు నావాళ్లు గనక నేను తట్టుకోలేను అని అంటున్నాడు. పరజనం
Lunch అయితే రక్తం ప్రవాహం అయిపోయినా ఫరవాలేదు. స్వజనం అయితే మాత్రం చిటికెన
వేలు కూడా విరగకూడదు. పరజనం అయితే తలలు తెగిపోయినా నష్టం లేదు.

13:00 → ఈ స్వ, పర భేదం ఉండరాదు అది మహా దోషము. స్వజనం కృష్ణ. ఆ స్వజనం అనే
మాట అది అర్జునుని యొక్క అవివేకానికి మచ్చు తునక. స్వజనం కాకపోతే
14:00 ఉత్తర గోగ్రహణం లో ఎవరెవర్నో సంహరించాడు. అంతకు ముందు అనేక
యుద్ధాలు చేసి నివాత కవచులు అనే ఒక పెద్ద Group of warriors వాళ్లందరిని
15:00 కూడా తునాతునకలుగా ఖండించి దునుమాడినాడు వాళ్లందరినీ కూడా నాశనం
చేసి పడేసాడు. అలాగ ఎన్నెన్నో యుద్ధాలు చేసాడు. ఎంతో మందిని చంపాడు
16:00 ఏదో మొట్టమొదటిసారిగా రక్తం చూస్తున్నట్టుగా మాట్లాడుతున్నాడు.
వాళ్లను చంపినప్పుడు స్వజనం అనే మాటే తోచలేదు. ఇప్పుడు బావమరిది,

పెద్దనాన్న, ఇలా ఈ బంధువులు కనపడేటప్పటికి మొత్తం philosophy అంతా
18:00 మారిపోయింది. తప్పేం లేదు. అతనేదో తప్పు చేసాడని నేను అనటం లేదు. అతను
ఆలోచించే పద్ధతి మాత్రం సరిగా లేదు. ఎప్పుడూ Duty అనేది plesent గా
Eve. ఉండాలి అని కోరుకోవటమే తప్పు. Duty plesent గా ఉండక్కర్లేదు.
ఒకప్పుడు Duty plesent duty ఉంటుంది. Eg: ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించటం
అందరూ లక్ష్మీనే వద్దనుకుంటే మరి నారాయణ కార్యం నిర్వహించేవారు ఎవరు.! కాబట్టి
Duty plesent గా ఉండాలి అనేమాట ~~అసలు~~ అననేకూడదు. Duty అయితే
plesent అయినాసరే, unplesent అయినాసరే చేయాల్సి ఉంటుంది
→ స్వజనం సముపస్థితం - నావాళ్లందరూ దగ్గరగా వచ్చారు.
కానీ ఎందుకు వచ్చారు? యుయుత్సవః - యుద్ధం చేయటం కోసం
వచ్చారు. this is something which I cannot handle

Priority ◂ Assignment ◂

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

Wk 15 → ఎప్పుడయితే నావాళ్ళందరూ ఈ రకంగా యుద్ధానికి సన్నద్ధులై ఉండగా చూశానో నేను వెంటనే నాకు ఏమవుతుందంటే మమ గాత్రాణి సీదంతి. నా అవయవములు సీదంతి అంటే పట్టు కోల్పోతున్నవి అని అర్థం.

Eg :- చక్కెర రావటం.

→ చూడండి ఎంత తీవ్రమైన మానసిక ఆవేశాన్ని పొందాడో మీరు ఊహించొచ్చు కళ్ళు తిరిగిపోయి, చక్కెర వచ్చినట్టిది అతనికి. ముఖం చ పరిశుష్యతి - నోరు ఎండిపోతున్నది నాలుక పిడచగట్టుకున్నది.

→ వేపథుశ్చ శరీరే మే జాయతే – పుట్టుచున్నది. ఏమిటి? శరీరం నందు వణుకు పుట్టుచున్నది. సంతకం కూడా చేయలేరు. రోమ హర్షశ్చ జాయతే వెంట్రుకలు నిక్క బొడుచుకొనుట, గగుర్పాటు అని అంటారు దాన్ని గగుర్పాటు. మొత్తం ఒళ్ళంతా జలదరిస్తుంది అంటారే అలాగ ఒక్కసారిగా జలదరిస్తుంది చాలా తీవ్రమైన Nervous Excitement. Highly dangerous Extreamly dangerous. ఇటువంటి Excitement లోకి మానవుడు వెళ్ళకూడదు అంటే అతని ఆవేశము పనికి రాదు. కోపావేశమైనా సరే, కరుణావేశం, దుఃఖావేశం ఈ Emotions ఆవేశ అవస్థలోకి వెళ్ళనివ్వరాదు. వాటిని చాలా వివేకంతోటి అలా నియంత్రించుకుంటూ ఉండాలి. సాక్షిభావంగా ఉండటం, వైరాగ్యం, ఇవన్నీ అవసరమండి. వైరాగ్యం లేనివాడు, వాడికి వయస్సు వచ్చినా బుద్ధి పెరగదు అలాగే ఉంటాడు. వైరాగ్యం లేనివాడితో Handle చేయటం చాలా కష్టం. ఎక్కడో అలాంటి వాళ్ళు ఉంటారే very Difficult to handle such people. వాళ్ళు దూరంగా ఉండటం మంచిది కాబట్టి ఈ సద్గుణాలు అన్నీ చాలా అవసరం మానసిక ఆరోగ్యానికి, శరీర ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమైన గుణాలు. ఇవన్నీ ఎందుకు చెప్పానంటే ఒక Emotional outburst అని అంటారు. తీవ్రమైన భావావేశం మనసులో వచ్చినప్పుడు ఇలాగంటి చాలా ప్రమాదకరమైన లక్షణములు దేహము నందు వస్తాయి.

→ ఇంత తీవ్రమైన ఆవేశం వచ్చినప్పుడే మనిషి కోపంతో ఊగిపోతుంటారు కొంతమంది ముఖం అంతా ఎర్రగా అయిపోతుంది, కళ్ళు ఎర్రగా అయిపోతాయి మనిషి ఇలా వణికిపోతూ ఉంటాడు గుండె వేగంగా కొట్టుకుంటుంది. Gastric జ్యూసులు అన్నీ కూడా ఆగిపోతాయి. పచన క్రియ ఎప్పుడూ జరుగుతూ ఉంటుంది మనం ఒక గంటలో తిన్న ఆహారాన్ని శరీరం 8 గంటలు కష్టపడి పచనం

Assignment Priority

చేస్తుంది కాబట్టి పచన క్రియ ఎప్పుడూ జరుగుతూ ఉంటుంది. మరి తీవ్రమైన ఆవేశం వచ్చినప్పుడు పచన క్రియ ఆగిపోతుంది ఎందుకంటే Energy ఇంత అక్కడ spend చేయటానికి కుదరదు. Energy అంతా కూడా ఈ ఆవేశం వైపుకి Re Direct

APRIL 2019

M	T	W	T	F	S	S
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	•	•	•	•	•

• అవుతుంది. Adrinalin అన్నీ కూడా, Harmones అన్నీ కూడా
08:00 Release అయిపోయి పచన క్రియ ఆగిపోతుంది. You need lot of Energy
in a short time. ఆవేశం అంటే మరి అలాగే ఉంటుంది కదా. అందుకోసం
09:00 Blood లో Sugar levels చాలా High గా పెరిగిపోతాయి. అంటే Liver, Insulin
Systems అన్నీ కూడా Disturb అయిపోతాయి. ఆ Disturbance ఇది మళ్ళీ
10:00 Set right అవటానికి 3 hours పడుతుంది. Disturb అవటానికి ఒక నిమిషం.
Eg: ఒక క్రిమినల్ కోపం ఆ కోపాన్ని తీవ్రంగా తీసుకొచ్చే Systemకి Sympathitic
11:00 nervous system అంటారు. దాన్ని Set right చేసే System ని Para
" " " ". ఇది overtime work చేస్తే one minute కోపం
12:00 లో ఉంటున్న స్థితికి overtime work చేస్తే మళ్ళీ 3 hrs లో set right
చేస్తుంది. మళ్ళీ Blood glucose levels set right అయ్యేదాకా Adrinalin flow
Lunch అలా ఆగిపోతుంది. అంతేకాకుండా రక్తంలో ప్రవేశించిన Adrinalin అంతా Neutralize
అవుతుంది Metabolize అవ్వాలి. అదంతా పోయిన తరువాత gastric juices
13:00 అన్నీ మళ్ళీ start అవుతాయి. Digesion process start అవుతుంది. ఇవన్నీ
జరిగి మళ్ళీ పేగు Normal కి వచ్చేటప్పటికి మూడు గంటలు పడుతుంది. కానీ
14:00 వీళ్ళు మళ్ళీ ఇంకో అరగంట లోపల మళ్ళీ కోపం తెచ్చుకుంటారు. ఇలా నడిపిస్తూ
పేద ఏదో మధ్య వయసు వచ్చేదాకా Body పాపం కష్టం పడుతుంది. తరువాత
15:00 Diabetic అంటారు. Diabetis ఇలాగే వస్తుంది. పైగా Heriditary వల్ల
వచ్చేది ఒకటి ఉంటుంది. Heridity వల్ల వచ్చే Diabetis ని Excersize
16:00 చేసి control చేయవచ్చు. ఇలా తెచ్చి పెట్టుకున్నదాన్ని ఇంకెలా control చేస్తారు
Diabetis is one of the problems. Heart problems కూడా Innumerable
17:00 → Heart problem కొంచెం భగవద్గీత, తరువాత వేదాంతం, వైరాగ్య
భాగవతం, కొంచెం ప్రాణాయామము, జపం ఇవన్నీ చేసుకుంటూ ఉంటే, కొంచెం శ్రద్ధగా
18:00 జీవించటం అలవాటు చేసుకుంటే, Heart మీ జోలికి రాదు. మీరు దాని
జోలికి వెళ్ళక్కర్లేదు. అంటే అర్థమేమిటో తెలుసునా? you are saving
Eve. Lakhs & Lakhs of Rupis అని అర్థం దానికి. కాబట్టి ఈ స్మృతి ఇక్కడ
వర్ణించిన స్థితిని భగవంతుడు దయచేసి ఏనాడు మన జీవితంలో రాకుండా
చూసుకోవాలి అందుకోసం నేను వివరించాను. ఇక్కడ వర్ణించిన స్థితి Perfect
Discription. ఇంత ఇంతకంటే Discription మీరు ఇంక ఎక్కడా కనిపించదు.

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

Priority Assignment

→ సీదంతి మమ గాత్రాణి, ముఖంచ పరిశుష్యతి
వేపథుశ్చ శరీరే మే రోమ హర్షశ్చ జాయతే॥ 29॥
→ అంతటి అర్జునుడు మహావీరుడు, యుద్ధాలు చేసిన దిట్ట
కదా ఒకసారి మహావీరుడు అంతటివాడు కళ్ళు తిరిగిపోయి

ఆ రథములో కూలబడ్డాడు అంతే.

30 వ శ్లోకం :

"గాండీవం స్రంసతే హస్తాత్త్వక్చైవ పరిదహ్యతే ।
న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః ॥ 30

"చేతినుండి గాండీవము (ధనస్సు) జారిపోవుచున్నది. చర్మము కూడా కాలిపోవుచున్నది. నేను నిలబడలేక పోవుచున్నాను. నా మనస్సు భ్రమించుచున్నది"

→ Same situation continue అవుతున్నాయి.

→ చేతిలోంచి గాండీవం పారేయటమంటే అది చాలా అమంగళకరమైన చర్య అని అన్నారు. ఎందుకంటే ఆయుధ పూజ అని మీరు విని ఉంటారు దసరా నాడు చేస్తారు. ఒక పని చేసేటువంటి వ్యక్తికి ఆ పనిముట్లు వాడి దైవంతో సమానం. Artillary లో వాళ్లకి ఏమని బోధిస్తారంటే Gun is God ప్రాణం పోయిన సరే నాదేది గాని Gun ని వదలకూడదు. అంచేతనే Artillary లో ఉండే Deaths అయినా కూడా వాళ్లు ఆ Gun మీద పడి చచ్చిపోతారు అంతేగాని Gun మాత్రం వదిలిపెట్టరు. ఒక Gun కి ఇద్దరో, ముగ్గురో ఉంటారు ఎందుకంటే Gun వదిలిపెట్టి వెళ్లిపోయారంటే Artillary man వాడు ఎందుకూ పనికి రాడు వాడి మీద లెక్క. ఆ సంగతి గనక Army వాళ్లకి తెలిస్తే వాళ్ళని Dismiss చేస్తారు. వెంటనే. Cowardice అనే Basis మీద వెంటనే Dismiss చేస్తారు.

→ కాబట్టి ఇలాంటి వాతావరణం అసలు యుద్ధరంగంలో కలలో కూడా అంగీకారం కాదు. అర్జునుడి విషయం మనం ఇంట్లో మనం మామూలుగా బోధనం చేసే వాళ్ళనే ఆ రకంగా (Angle) చూడకూడదు. చూస్తే చాలా తప్పు అది. అర్జునుడు మాట్లాడింది బాగానే ఉంది అంటారు కొంత మంది. అది బాగా లేదు చాలా తప్పు అది Eg:- కృష్ణ మీనన్ - Defence Minister He used to talk like Arjuna -

→ మీరు రక్తపాతం ఆగుతుందని అనుకుంటే అలా పొరపాటు అదే కానీ మరొకటి కాదు రక్తపాతం ఎప్పుడు ఆగుతుంది అంటే వీళ్లదగ్గర మంచి శ్రద్ధమైన Guns ఇతర Instruments బాగా ఉండి. వీళ్లు చక్కగా Training అయి బాగా ఉంటే ఏ రక్తపాతం ఉండదు. వీళ్ల దగ్గర Guns weaker అని వీళ్లు యుద్ధం చేయటానికి పనికి రారని అవతల వాళ్లకి తెలిస్తే, వీళ్ళ positions లో వీళ్ళు ఉండగానే అందరూ కూడా అంటించి పెట్టేయబడతారు. అదే అయింది. చైనా Army vs. Indian Army

Assignment Priority

APRIL 2019

M	T	W	T	F	S	S
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	•	•	•	•	•

→ ఎప్పుడూ కూడా మీరు యుద్ధరంగ స్థితిని ఇక్కడ Political speeches కి తగ్గట్టుగా అంచనా వేయద్దు దయచేసి. యుద్ధ రంగం పరిస్థితికి మన నిత్య జీవితంతో ముడి పెట్టి మీరు అంచనా వేసే ప్రయత్నం చేయద్దు. శాంతికాలపు ఇవన్నీ కూడా యుద్ధరంగంలో పనికి రావు.

→ గాండీవం స్రంసతే హస్తాత్. ఒక Duty చేయాల్సిన వ్యక్తికి ఆ పనిముట్టు చేతిలోంచి జారిపోవటము అంటే అంత అమంగళము ఇంకొకటి లేదు. శివలింగానికి అభిషేకము చేయటానికి కూర్చుని, ఆ శివలింగం కింద పడితే పగలగొట్టినట్లయితే అమంగళం. పుస్తకం పాఠం చెప్పాలని కూర్చుని, ఆ పుస్తకం ఎత్తునుంచి కింద పడితే, అట్ట విరిగిపోతే అది అమంగళం.

→ Pen తోటి వ్యాసం రాస్తాను, పరీక్ష రాస్తాను అని కూర్చుని ఆ Pen కింద పడితే విరక్కొట్టుకుంటే అమంగళం. అన్నం వండుదామని మొదలెట్టి ఆ గిన్నె వార్చు అన్నం వార్చే time లో దాన్ని పొయ్యిలో పడిపోతే అన్నం అంతా కింద పడిపోతే అమంగళం. కాబట్టి చేతిలోంచి గాండీవం జారిపోవుచున్నది అలాంటి మాట అసలు మన నోటెంబట రాకూడదు. చాల అమంగళకరమైన మాట

→ త్వక్ చైవ పరిదహ్యతే:- నాకు శరీరం అంతా జ్వరం వచ్చేసింది. జ్వరము అనేది Bacterial Infection వల్ల వస్తుంది తీవ్రమైన మానసిక ఆవేశం వల్ల జ్వరం వస్తుంది temperature పెరిగిపోతుంది. Body Excess Heat ని produce చేస్తుంది

→ ఇంతలోకి చెప్పొచ్చేదేమిటంటే 'న చ శక్నోమి అవస్థాతుం.' నిలబడి ఉన్నాడు రథంలో నిలబడి యుద్ధం చేస్తారు కదండీ. కూర్చుని యుద్ధం చేస్తారా ఏమి? అతనంటాడు ఈ రథములో నిలబడి ఉండే సామర్థ్యము నాకు లేదు. I cannot stand any more. OK కూర్చుని ఆలోచించు అంటే "భ్రమతీవ చ మే మనః" నా మనస్సు కూడా భ్రమను పొందియున్నది. మనస్సు భ్రమని పొందటం అంటే ఏమిటో తెలుస్తూ ఉంది. నేను ఎక్కడ ఉన్నాను ఇప్పుడు? మీరు ఎవరండీ? దీన్ని భ్రమ చెందటం అంటారు. నా పేరేమిటి, నేనెవరిని? అంటే చుట్టు పక్కల ఉన్న వాతావరణాన్ని కూడా విస్మరించేసి మనస్సు పని చేయటం మానేసిందని అర్థం.

→ "కిం కర్తవ్యతా విమూఢః" అంటారు. అంటే Next what is to be done. కూర్చోవాలా, నిల్చోవాలా, వెళ్ళిపోవాలా?, పారిపోవాలా స్థిరంగా కూర్చోవాలా? ఏమి అర్థం కావటం లేదు. ఆ స్థితిలో అర్జునుడు చేరుకున్నాడు.

MAY 2019

S	M	T	W	T	F	S
•	•	•	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	•

Priority

Assignment